# వాస్తవం
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా
డెయిలీ. కామ్
శుక్రవారం
13.03.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై అభిశంసన

### నోటీసుపై193 మంది ఎంపీల సంతకాలు



కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభింసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. 'సర్', 'ఓట్ చోరీ'విషయంలో అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలకు చెందిన 193 మంది ఎంపీలు నోటీసులో సంతకాలు చేశారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున ఎగువ సభ లేదా దిగువ సభలో సీఈసీని తొలగించాలనే నోటీసు ఇవ్వాలని వీరంతా భావిస్తున్నారు. సీఈసీని తొలగించాలనే డిమాండ్‌తో ఇండియా కూటమికి చెందిన 193 మంది ఎంపీలు రెండు సెట్లతో కూడిన నోటీసులపై సంతకాలు చేశారు. వీరిలో లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు 130 మంది, రాజ్యసభకు చెందినవారు 63 మంది ఉన్నారు. అయితే.. ఏ సభలో సీఈసీపై నోటీసు ఇవ్వనున్నారు? అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది.

# ఆర్ఎఫ్‌సీఎల్ బూడిదపై నేతల కన్ను?

- కోట్లాది రూపాయల విలువైన బూడిదను సొమ్ముచేసుకునే ఎత్తుగడలో నేతలు ?
- కర్మాగార అధికారులపై ఒత్తిడి?
- మళ్లీ షురువైన కొలువుల దందా ?
- కర్మాగార విలువైన భూములను కాజేసే పనిలో కొందరు నేతలు

4లో..




పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజక వర్గం లోని ఆర్ఎఫ్‌సీఎల్ ఎరువుల కర్మాగారంలో కోట్లాది రూపాయాల విలువైన నల్ల బూడిదను కొల్లగొట్టడానికి కొందరు నేతలు యత్నిస్తు న్నట్లుగా ఆరోపణలు ఊపందుకున్నాయి. అదేవిధంగా మళ్ళీ కర్మాగారంలో కొలు వుల దందా మొదలయినట్లుగా ప్రచారం కూడా జరుగుతోంది. అదేవిధంగా ఎరువుల కర్మాగారానికి చెందిన భూములపైన కూడా కొందరు నేతల కన్నుపడి స్వాహా చేసే ఎత్తు గడలో ఉన్నట్లుగా స్థానికుల్లో చర్చ నడుస్తోంది.

## రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు

**5,28,239 మంది విద్యార్థులు, 2,676 పరీక్షా కేంద్రాలు**



**హైదరాబాద్, మార్చి 12 :** పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలున్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే అన్ని పాఠశాలకు పంపించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30వరకు ఉంటాయి.

## నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు సహకారం

- హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ వచ్చిందంటే.. హాలీవుడ్ వచ్చినట్లే
- నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధం
- ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురావడానికి ప్రయత్నం
- తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ
- తెలంగాణ రాష్ట్రం అంటేనే వ్యాపారం
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్, మార్చి 12 :**

నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ శ్రీ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్ఆర్ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. చెన్నైలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని నందమూరి తారక రామారావు , అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తీసుకు వచ్చారని గుర్తుచేశారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని పేర్కొన్నారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పానని ప్రస్తావించారు. ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురా వడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని.. తమ రాష్ట్రం అంటేనే వ్యాపారమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఒక్కొక్క పేజీ తిరగేసిన కొద్దీ వికారం ఎక్కువ అవుతున్నది. నేల విడిచి సాము చేసి ఆచరణ సాధ్యం కానీ, ఆమోద యోగ్యం కానీ అసం బద్ధ ప్రతిపాదనలను కమిషన్ చేసింది. ఈపాటికి ప్రభుత్వం ఈ నివేదికను తెరచి ఉంటే వెంటనే చెత్తబుట్టలో పడవేసి సమాజానికి విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని పారదర్శకంగా చాటి చెప్పి ఉండేది.**

## నవ్యత పేరుతో నేల విడిచి ఆకునూరి సాము



5లో..

## పరిశ్రమలను స్థాపించే భూసేకరణలో

# గంగాదేవి గుట్టను మినహాయించాలి

వాస్తవం : అడ్డగూడూరు :

పరిశ్రమలను స్థాపించే భూసేకరణలో యాదవుల కుల దైవమైన గంగాదేవి గుట్టకు మినహాయింపు ఇవ్వాలని మండల పరిధిలోని రేపాక డి గ్రామ యాదవ కులస్తులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల పరిధిలోని రేపాక డి గ్రామంలో గంగాదేవి గుట్ట వద్ద నిర్వహించిన విలేఖరుల సమావేశంలో యాదవ కులస్తులు మాట్లాడుతూ... సర్వే నెంబర్ 165లో సుమారు 185 ఎకరాల భూమిని పారిశ్రామిక అవసరాల కోసం ప్రభుత్వం సేకరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, సేకరిస్తున్న భూమిలోనే గత 300 సంవత్సరాల నుండి మా పూర్వీకులు మేము అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే కుల దైవాలైనా గంగాదేవి, లింగమంతుల స్వామి, కోటప్ప గుడులు కలవు.ప్రతి 3,5 సంవత్సరాల కోసారి పండుగలు జరుపుకొని, ఈ గుట్ట చుట్టుపక్కల మా జీవనాధారమైన గొర్లను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. మా జీవనాధారం



కోల్పోకుండా ఈ గుట్టలను మినహాయింపు చేసి మాకు న్యాయం చేయగలరని కోరుచున్నామని తెలిపారు. మాకు న్యాయం చేయని యెడల న్యాయం జరిగే వరకూ ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా ధర్నాలు రాస్తా రోకోలు చేసి మాభూమిని గంగాదేవి గుట్టను కాపాడుకుంటామని రైతులు, యాదవ కులస్తులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రేపాక డి గ్రామానికి చెందిన రైతు కర్ల యాదగిరి తనకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి కలదని, ఈ భూమి మొత్తం ఇండస్ట్రియల్ పార్కులో పోతుందని, తన కుటుంబానికి వ్యవసాయమే జీవనాధారం అని, ఈ భూమికి బదులు వేరే చోట భూమిని కేటాయించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు గొలుసుల ముత్తయ్య, పెద్ద గొల్ల ముక్కాముల లింగయ్య, గొలుసుల నరసింహ,సారి గొల్ల ముక్కాముల సైదులు, ముక్కాముల నరేష్, యాదమల్లు, గొలుసుల నవీన్, గొలుసుల ఉపేందర్, రామ నర్సయ్య, గణేష్ పురుషోత్తం, నాగరాజు, కొమరమల్లు, నరేష్, గంగమల్లు, వెంకటేశ్వర్లు, సోమన్న, ఉమేష్, గంగయ్య, మల్లేష్, మల్లయ్య, నరేష్, యాదగిరి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర ప్రొఫెషనల్ సెల్

# కన్వీనర్‌గా బాల్ద అశోక్

వాస్తవం : శేర్లింగంపల్లి



బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, అఖిల భారత కనీస వేతన సంఘం మాజీ సభ్యులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నేపథ్యంతో ఎన్నో సేవాకార్యక్రమాలు చేసిన బాల్ద అశోక్ బీజేపీ రాష్ట్ర ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బాల్ద అశోక్ మాట్లాడుతూ సమాజంలో అనేక రంగాలలో ఉన్న ప్రొఫెషనల్స్‌కు నరేంద్రమోడీ కేంద్రప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించి పార్టీ లోకి ఆహ్వానిస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రొఫెషనల్స్ ని బిజెపి వైపు అడుగులు వేయించి పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర జాతీయ నాయకత్వానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# తప్పిన పెను ప్రమాదం





వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం ఆర్టీసీ బస్సును 102 అంబులెన్స్ ఢీ కొట్టింది.ఈ సంఘటనలో పెను ప్రమాదం తప్పింది. అందరు క్షేమంగా బయటపడ్డారు. కరీంనగర్ డిపోకు చెందిన ఎలక్ట్రిక్ బస్సును అంబులెన్స్ ఢీకొటడంతో భయభ్రాంతాన్ని గురయ్యారు.కామారెడ్డి వెళ్లేందుకు బస్టాండ్‌లోకి వస్తుండగా వాటిలిన ప్రమాదంలో రెండు వాహనాలు పాక్షికంగా ధ్వంసమైయ్యాయి.ఈ ప్రమాద సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డారు.ఎవరికీ గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి తీసుకున్నారు.

# జుక్కల్‌లో జోరుగా పేకాట అడ్డాలు

### పట్టించుకొని సంబంధిత అధికారులు రోడ్డున పడుతున్న యువత

వాస్తవం : కామారెడ్డి జిల్లా ప్రతినిధి

జుక్కల్ మండల పరిధిలో పేకాట స్థావరాలు జోరుగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బహిరంగంగానే పేకాట జరుగుతున్నప్పటికీ పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా పేకాట స్థావరాలు పెరుగుతున్నప్పటికీ వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా దందా కొనసాగుతున్న ఇటు వైపు పోలీసులు కన్నెత్తి చూడకపోవడం వెనుక అంతర్యం ఏమిటని పలువురు ఆరోపిస్తున్నారు. పేకాట రాయుళ్లు విచ్చలవిడిగా అడ్డాలను మారుస్తూ, దందా కొనసాగిస్తున్నారని, ఆకస్మిక దాడులు లేకపోవడం, పట్టింపు లేనట్లుగా వివరించడంతో జోరుగా మండలంలో పేకాట కొనసాగుతుందని సమాచారం.

**పక్కదారి పడుతున్న యువత :**

జోరుగా ఆయచోట్ల పేకాట స్థావరాలు కొనసాగుతున్నంతో యువత పక్కదారి పడుతున్నారు. దీంతో పలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, యువత మరిన్ని చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారని ఆయా గ్రామాల్లో ప్రజలు



ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితి కారణంగా యువత తప్పుదారి పడుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పేకాట స్థావరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం



వాస్తవం : మోత్కూర్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, మౌలిక సదుపాయాలను అంచనా వేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందం గురువారం మోత్కూరు మండలంలోని మున్సిపాలిటీ పరిధిలో గాంధీనగర్, పద్మశాలి కాలనీ, కాశవారి గూడెం,ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసింది. ఈ సందర్భంగా నోడల్ బృంద సభ్యులు వనం వెంకటేశ్వర్లు సత్తిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలల పనితీరుపై ప్యానల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు , పాఠశాల పరిసరాల పరిశుభ్రత, క్రీడలు, లైబ్రరీ నిర్వహణ, ఉపాధ్యాయుల డైరీలు, లెసన్ ప్లాన్స్, ఎఫ్ ఎల్ ఎన్,ఎఫ్ ఎల్ ఎస్ ,ఉపాధ్యాయుల హాజరు, స్టాక్ రిజిస్టర్లు, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.అలైన్మెంట్ పాటించాలని, ఉపాధ్యాయ సమీక్ష సమావేశం లు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు వనం వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, పాఠశాల హెడ్మాస్టర్లు,పుష్పలత,పరమేశ్వరి,నర్సయ్య, సుధాకర్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఉద్యోగులకు టైం స్కేల్ మంజూరు

వాస్తవం : వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఉప ప్రధానార్చకులుగా పనిచేయుచున్న అయిదుగురు ఉద్యోగులకు, అసిస్టెంట్ కమీషనర్ టైం స్కేలు మంజూరు చేస్తు ఆలయ ముఖ్య కార్యానిర్వహణ అధికారి ఎల్ రమాదేవి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అసిస్టెంట్ కమీషనర్ స్కేలు పొరువెల్లి భాను, ఉప ప్రధాన అర్చక సమాఖ్య కేశన్నగారి శ్రీకాంత్, ఉప ప్రధాన అర్చక చంద్రగిరి శరత్ , ఉప ప్రధాన



అర్చక నమిలికొండ రాజేశ్వర శర్మ, ఉప ప్రధాన అర్చక కటుకూరి వెంకటయ్యలు పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చ కులు ఈశ్వర్ గారి సురేష్, తదితర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# చూడతరమా...
# కోమటిచేను పల్లె ప్రజల కష్టాలు

**మిషన్ భగీరథ పైపు పగిలి గత కొంతకాలంగా వృథాగా కారిపోతున్న నీరు**

**కారిపోతున్న నీటితో కాలనీలు చెరువులౌతున్న తీరు**

**వాస్తవం : కాసిపేట :**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని కోమటిచేను గ్రామానికి తాగునీటిని అందించే మిషన్ భగీరథ ముఖ్య గ్రీడ్ పైపులు పగిలి సంవత్సరనర కాలంగా.. నీరు లీకై.. గ్రామానికి చెందిన దుర్గం శ్రీనివాస్, దుర్గం వెంకటస్వామి ఇంటి ముందు ఒక చెరువులా తయారైంది. మిషన్ భగీరథ పైపుల మరమ్మతులు చేయాలని ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్న సంబంధిత అధికారులు కానీ, గ్రామ పాలక సిబ్బంది గాని పట్టించుకున్న పాపాన పోలేదు. కేవలం ఎలక్షన్ వచ్చినప్పుడు ఓటు వేయమనడం, గెలిచిన తర్వాత ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం గత కొన్ని ఏళ్లుగా ఈ గ్రామంలో పరిపాటిగా మారిందంటున్నారు గ్రామ ప్రజలు, ఏండ్ల కాలంగా.. నీరు ఒకే చోట నిలవడం వలన దుర్వాసన వెదజల్లుతూ .. ఇండ్ల చుట్టూ.. దోమల బెడద ఎక్కువై తరుచుగా జబ్బుల బారిన పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు, పరిశుభ్రత కరువై, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి, ఈ ప్రాంతంలో విష సర్పాలు యదేచ్ఛగా తిరుగుతూ.. ఏ క్షణం, ఏ ఆపద సంభవిస్తుందో నని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బ్రతుకుతున్నారు, ఈ ప్రదేశం చాలాకాలంగా నీటిలో నానడం వలన అక్కడున్న ఎలక్ట్రికల్ పోల్ ఒకవైపు ఒరిగిపోయి కరెంటు తీగలు ఇండ్ల మీద పడే అవకాశాలు ఉన్నాయని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా..సంబంధిత అధికారులు, గ్రామ పాలక సిబ్బంది స్పందించి తగిన మరమ్మత్తులు చేయాలని బాధితులు కోరుతున్నారు.



## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో
# భాగస్వాములు కావాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : తంగళ్ళపల్లి**

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులు భాగస్వాములు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలిలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం తంగళ్ళపల్లి మండలం జిల్లెలలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ఐదు దశలో కార్యక్రమాలు ఉన్నాయన్నారు. గ్రామ సభల సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో వివిధ నేరాల్లో 700 మంది మరణించారని, రోడ్డు ప్రమాదాల్లో 7వేల మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనదారులు ప్రధానంగా హెల్మెట్ లేకుండా వెళ్తుండడంతో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించాలని, వాహనం ఎక్కినప్పటి నుంచి కింద దిగే వరకూ సెల్ ఫోన్ వినియోగించవద్దని సూచించారు. ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ గీత,



జడ్పీ సీఈవో వినోద్ కుమార్, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా వైద్య అధికారి రజిత, మున్సిపల్ చైర్మన్లు రాజు, కళ, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వ్యవసాయ కళాశాల డీన్ సునీత దేవి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, గ్రామ సర్పంచ్ దుబ్బాక రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సీఎల్ బూడిదపై నేతల కన్ను?

**●కోట్లాది రూపాయల విలువైన బూడిదను సొమ్ముచేసుకునే ఎత్తుగడలో నేతలు ?**

**●కర్మాగార అధికారులపై ఒత్తిడి?**

**●మళ్లీ షురువైన కొలువుల దందా ?**

**●కర్మాగార విలువైన భూములను కాజేయడానికి కొందరు నేతల యత్నం**

**వాస్తవం : గోదావరిఖని**

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజక వర్గం లోని ఆర్ఎఫ్‌సీఎల్ ఎరువుల కర్మాగారంలో కోట్లాదిరూపాయాల విలువైన నల్ల బూడిదను కొల్లగొట్టడానికి కొందరు నేతలు యత్నిస్తున్నట్లుగా ఆరోపణలు ఊపందుకున్నాయి.అదేవిధంగా మళ్ళీ కర్మాగారంలో కొలువుల దందా మొదలయినట్లుగా ప్రచారం కూడా జరుగుతోంది. అదేవిధంగా ఎరువుల కర్మాగారానికి చెందిన భూములపైన కూడా కొందరు నేతల కన్నుపడి స్వాహా చేసే ఎత్తుగడలో ఉన్నట్లుగా స్థానికుల్లో చర్చ నడుస్తోంది.గత బీఆర్ఎస్ హయాంలో ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువత నుంచి కొందరు నేతలు లక్షలాది రూపాయలు తీసుకుని వారిని మోసగించిన విషయం తెల్సిందే.తాత్కాలిక ఉద్యోగాల కోసం అప్పులు చేసి లక్షలాది రూపాయలు కొందరు నేతలకు చెల్లించి మోసపోయిన వారిలో కొందరు బలవన్మరణాలకు పాల్పడిన విషయం తెల్సిందే.తాము అధికారంలోకి వస్తే ఆర్ఎఫ్‌సీఎల్ బాధితులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేసింది.అయితే అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఇంతవరకూ బాధితులకు న్యాయం జరగలేదు.అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని పంథాలోనే మళ్ళీ నేడు కూడా కొలువుల దందా షురువైనట్లుగా గుసగుసలు విన్పిస్తున్నాయి.అన్నింటికన్నా ముఖ్యంగా ఆర్ఎఫ్‌సీఎల్‌లో కోట్లాది రూపాయల విలువైన నల్ల బూడిద ఉన్నట్లుగా సమాచారం.ఈ బూడిదను ఎలాగైనా మాయం చేయాలనే ఎత్తుగడలో ముఖ్యనేత ఒకరి కన్నుపడినట్లుగా ప్రచారం జరుగుతోంది.ఈ బూడిదను సొమ్ముచేసుకునే అవకాశం ఇవ్వాలని ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులపైన తీవ్రమైన ఒత్తిడిని తీసుకొస్తున్నారనే ఆరోపణలున్నాయి.కార్మికులతోపాటు కొందరు స్థానిక నేతలు కూడా వివిధకారణాలు సాకుగా చూపెడుతూ కర్మాగారం ఎదుట అలజడి చేసి ఎలాగైనా విలువైన బూడిద తరలింపునకు మార్గాన్ని సుగమం చేసుకునే ఎత్తుగడలో ఉన్నారనే వార్తలు వస్తున్నాయి. బూడిద కోసం వస్తున్న ఒత్తిళ్లను భరించలేక ఆర్ఎఫ్‌సీఎల్ ముఖ్య ఉద్యోగి సెలవులపై వెళ్ళారనే ప్రచారం ఉంది.అయితే గతంలో కూడా ఆర్ఎఫ్‌సీఎల్ కర్మాగారంలో ఉన్న బూడిదను తరలించాలని కొందరు ప్రయత్నించగా అప్పటి కలెక్టర్ ఈ ప్రతిపాదనలను తిరస్కరిస్తూ సర్క్యులర్ జారీ చేసినట్లుగా సమాచారం.ఈ బూడిదను అక్కడ నుంచి తరలిస్తే వరదలతో దిగువ కాలనీలు వర్షాకాలంలో జలమయం అవుతాయని బూడిద తరలింపు ప్రతిపాదనను తిరస్కరించనట్లుగా చెబుతున్నారు.అయితే ఇటీవల కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ప్రజలు మనకు అధికారాన్ని అందించారు కదా..మనం ఏం చేసినా చెల్లుతుందనే ధోరణిలో కొందరు అధికార పార్టీ నేతలు ఇలాంటి అక్రమ దందాలకు తెరలేపినట్లుగా బలమైన ఆరోపణలు వస్తున్నాయి.ఇప్పటికే ఎన్టీపీసీ బూడిద వ్యవహారంలో కోట్లాది రూపాయలు అక్రమమార్గంలో లూటీ జరుగుతున్న విషయం తెల్సిందే.ఈ బూడిద దందా లూటీని ప్రశ్నించే గొంతులపై అక్రమ పద్ధతుల్లో కేసులతో వేధించడమే కాక దందా వెలుగులోకి రాకుండా కొన్ని వర్గాలను డబ్బులతో కప్పిపెడుతున్న విషయం అందరికీ తెల్సిందే.ఈ బూడిద దందాతో రేవంత్ ప్రభుత్వానికి తీరని డ్యామేజ్ ఏర్పడుతున్నా పట్టింపులేకుండా ఉండటం వెనక కూడా అనేక అనుమానాలున్నాయి. ఈ బూడిద దందాతో లూటీ చేసిన కోట్లాది రూపాయల్లో వాటాలు ఎవరికి చేరుతున్నాయనే అనుమానాలు సర్వత్రా ఉన్నాయి.ఇదిలా ఉంటే ఇప్పుడు ఆర్ఎఫ్‌సీఎల్ కర్మాగారంలో ఉన్న కోట్లాది రూపాయల విలువైన బూడిదను సొమ్ముచేసుకోవాలని పెద్ద తలకాయలు ఎత్తుగడలు వేస్తుండగా ఆర్ఎఫ్‌సీఎల్ ఫ్యాక్టరీకి సంబంధించిన భూములను కాజేయాలని ద్వితీయ శ్రేణి నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లుగా తెలుస్తోంది.ఇక తృతీయ శ్రేణి నేతలు కొలువుల దందా మొదలుపెట్టినట్లుగా ప్రచారం ఉంది.ఇలా ఎవరికి తోచిన రీతిలో వారు తమ పనికానిచ్చుకోవడానికి అధికారులను లొంగదీసుకోవడానికి వివిధ మార్గాలను ఎంచుకున్నట్లుగా సమాచారం.అధికారాన్ని అడ్డం పెట్టుకుని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న వివిధ కర్మాగారాలు,సంస్థలపై ఒత్తిళ్లు పెరిగిపోయినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా అధికార పార్టీ నేతలకు కొమ్ముకాస్తు తమ నోటిదురుసుతో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చెలరేగిపోతున్న అధికారుల వ్యవహారం కూడా శృతిమించుతోంది.ఈ వ్యవహారంలో ఇప్పటికే అనేక వర్గాలు నిరసనలు తెలుపుతున్నా అధికారం తలకెక్కిన నేతలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు.దీంతో ప్రజల్లో నానాటికి ప్రభుత్వం పైన,అధికార పార్టీపైన వ్యతిరేకత పెరుగుతోంది.అయితే వ్యతిరేకత ఉంటే ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు ఎలా పట్టం కట్టారనే వాదం తీసుకొచ్చే వారు ఉన్నారు.అయితే స్థానిక ఎన్నికల్లో సహజంగా అధికార పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపుతారు.తమ బతుకులు బాగుపడతాయనే కారణంతో అధికారపార్టీ వైపు అనుకూల ఫలితాలు ఉంటాయి. అంతమాత్రాన ప్రజలు మమ్మల్ని గెలిపించారు కదా..ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని విర్రవీగితే అనంతరం జరిగే ఎన్నికల్లో నేలకు దింపడం కూడా ప్రజలకు బాగానే ఎరుక.ఈ ఫార్ములా అనేకసార్లు అనేక సందర్భాల్లో నిరూపితమైన చరిత్ర. స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన పార్టీలు అనంతరం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో దారుణంగా బోల్తాపడిన విషయం మరువరాదు.ఈ విషయం రామగుండం నియోజక వర్గానికి కూడా వర్తిస్తుంది.ఇప్పటికైనా ఈ బూడిద దందాలు..కొలువుల జాతరలను మానేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు స్వంత పార్టీనేతలే అంటున్నారు.వచ్చే ఎన్నికల్లో మళ్ళీ హస్తం హవా నడవాలంటే అక్రమదందాలతో పార్టీకి, ప్రభుత్వానికి నష్టం చేసే భజన నేతలను, రౌడీ మూకలను అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అక్రమ కేసులతోనో, అతి చేసే అధికారులతోనే తమ స్థానాలు నిలుస్తాయనుకునే నేతలు ఎందరో కాలగర్భంలో కలిసిపోయిన విషయాన్ని గుర్తెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.ఇక మీదటైనా ఈ ప్రాంత వనరులు దుర్వినియోగం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ పెద్దలపైన ఉన్నదని అంటున్నారు.చూడాలి మరి పట్టించుకుంటారా? లేదా అని?




**పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజక వర్గం లోని ఆర్ఎఫ్‌సీఎల్ ఎరువుల కర్మాగారంలో కోట్లాదిరూపాయాల విలువైన నల్ల బూడిదను కొల్లగొట్టడానికి కొందరు నేతలు యత్నిస్తున్నట్లుగా ఆరోపణలు ఊపందుకున్నా యి.అదేవిధంగా మళ్ళీ కర్మాగారంలో కొలు వుల దందా మొదలయినట్లుగా ప్రచారం కూడా జరుగుతోంది. అదేవిధంగా ఎరువుల కర్మాగారానికి చెందిన భూములపైన కూడా కొందరు నేతల కన్నుపడి స్వాహా చేసే ఎత్తు గడలో ఉన్నట్లుగా స్థానికుల్లో చర్చ నడుస్తోంది.**

# డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తుకు ముప్పు

**- పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

**వాస్తవం : రామగుండం రూరల్**

పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని అంతర్గాం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో, అంతర్గాం మండల కేంద్రంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎస్ఐ వెంకట్ ఆధ్వర్యంలో మండల ప్రజలను ఒకేచోట సమీకరించి పిల్లల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాలు, అరైవ్ అలైవ్ కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి , ఎస్.పి. నాయక్ బంజారా (ప్రవచనకర్త) హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీపీ బి. రామ్ రెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నదని తెలిపారు. యువత చెడు స్నేహాలు, ప్రలోభాలకు లోనుకాకుండా తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఒక్కసారి డ్రగ్స్‌కు బానిస అయితే ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బ తింటాయని చెప్పారు. డ్రగ్స్ సమస్య కేవలం వ్యక్తిగత సమస్య మాత్రమే కాకుండా సమాజానికి కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయం, వినియోగం చేస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి అని పిలుపునిచ్చారు.పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని డీసీపీ తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు.డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని డీసీపీ తెలిపారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, మితిమీరిన వేగంతో వాహనం నడపకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం వంటి నియమాలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, అంతర్గం ఎస్ ఐ బోయ వెంకట్, ఏం వి ఐ రామగుండం సంతోష్ రెడ్డి, అంతర్గం మండల సర్పంచ్ లు, దాదాపు 300 మంది స్థానిక ప్రజలు, యువత, విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.






## భవన కట్టడాలు, ఉద్యోగ కూల్చివేతలు

# నవ్యత పేరుతో నేల విడిచి ఆకునూరి సాము

ప్రస్తుత పాఠశాలల్లో అనేక వసతుల వనరుల సమస్యలను ఎదుర్కొంటున్న ట్లు, బహుళ బోధన ఉన్నట్టు, ఆంగ్ల భాషా నైపుణ్యాలను లేమి ఉన్నట్లు, బో ధనేతర కార్యక్రమాలు అధికమైనట్లు, బోధనా సమయం ఉపాధ్యాయుడికి రోజుకు 3 గంటలు మాత్రమే ఉంటున్నట్టు, తరగతి గదుల కొరత, గ్రంథాలయాలు, సైన్స్ లాబ్లు, క్రీడా సౌకర్యాల కొరత ఉన్నట్లు, సహపాఠ్య అంశాల అమలులో ఇబ్బందులు ఉన్నట్లు కమి షన్ గుర్తించింది. దానికి కారణాలు యాజమాన్య, పర్యవేక్షణ మరియు నిధుల కేటాయింపు అని కాకుండా చిన్న తరగతి గదులు – చిన్న పాఠశాలలు అని తీర్మానించి, తెలంగాణ పబ్లిక్ స్కూ ళ్లు మాత్రమే పరిష్కారం అన్నారు. కమి షన్ ఏర్పాటునుండి పబ్లిక్ స్కూళ్ళ భావ న ఇంజెక్ట్ చేస్తూనే ఉన్నారు. మౌలిక వసతులు మరియు కేంద్రీకృతమే ప్రత్యా మ్నాయ మార్గం అన్నారు. అందుబాటు అనేది విస్మరించారు. విద్యాహక్కు చట్టం బహుశా మన రాష్ట్రానికి వర్తించదు అని అనుకున్నారు కాబోలు. లేదా మనది స్వయం ప్రతిపత్తి ఉన్న ప్రత్యేక రాజ్యంగా భావించారో తెలియదు. కమిషన్ తిరిగిన జపాన్ దేశంలో కేవలం ఒక్క విద్యార్థి కోసం ట్రైన్ నడుపుతున్న ప్రభుత్వ అనుభవాన్ని పరిగణించలేకపోయారు. మన దేశ రాష్ట్ర ఆర్థిక వనరులు అందుకు ఆమోదయోగ్యం కాకపో వచ్చు. కానీ ఆ స్ఫూర్తి పట్టుకోలేక పోయారు. ప్రతి గ్రామానికి ప్రభుత్వ పాఠశాలను దూరం చేయడం గురించి పునరాలోచించాలి.

నాణ్యత కోసం ఇచ్చిన సూచనలలో పూర్వ ప్రాథమిక మినహా అన్ని ప్రస్తు తం జరుగుతున్నవే ఉన్నాయి. అయితే అవి ప్రస్తుతం అమలు కావడం లేదన్నారు. విద్యా విషయక అంశాలు ప్రస్తుతం ఉన్న వాటిని వారు సరైన రీతిలో స్వీకరించినట్లు కనపడడం లేదు. ప్రస్తుతం ఫలితాలు అత్యంత స్వల్పంగా ఉండడా నికి గల కారణాలను వారు విశ్లేషించ లేదు. ప్రస్తుత రాష్ట్ర స్థానాన్ని సంవత్స రాల వారిగా ఉదాహరించిన కమిషన్ మెరుగుపడడం కోసం మరెన్నో సూచనలు చేయవలసింది. కానీ అలా జరగ లేదు. పైగా సహకార పునశ్చరణ కోసం 9,10 తరగతులకు సాయంత్రం 4.30 నుండి 6.30 వరకు రెండు గంటలు కేటాయించాలన్నారు. కానీ విద్యార్థుల మానసిక సంసిద్ధత మేరకు విద్యా హక్కు చట్టంలో కేటాయించిన బోధనా అభ్యసన గంటల పరిధిని దాటి వారు అదనంగా రెండు గంటలు కేటాయించడాన్ని మరియు ఆ సమయంలో విద్యార్థుల స్నాక్స్ సంబంధించిన ఎలాంటి వ్యాఖ్యానం లేదు. ఇలాంటి విధానాన్ని భవిష్యత్తులో విలీనం చేయనున్న 11, 12 తరగతులకు కూడా అమలు చేయాలన్నారు. వీటికోసం స్థానికంగా అర్హత కలిగిన కాంట్రాక్టు టీచర్లను నియమించాలని, మెడిసిన్ ఇంజనీరింగ్ పోటీ పరీక్షల సన్నద్ధత వీరి ద్వారా జరగాలని, వారికి ఎస్ సి ఈ ఆర్ టి ద్వారా తగు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. అయితే అన్ని గ్రామాలలో ఇలాంటి అర్హ తలు ఉన్నవారు దొరుకుతారా? ప్రభుత్వమిచ్చే పారితోషికం సంతృప్తికరంగా ఉంటుందా? వాలంటరీగా సేవ చేయ వలసి ఉంటుందా? అన్న సంశయాలకు స్పష్టత లేదు. ముఖ్యంగా ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రవర్తన క్రమశిక్షణ భద్రత మరియు డ్రగ్స్ వంటి అంశాలతో ఇబ్బందికరంగా ఉండగా తాత్కాలి కమైన అనధికారిక వ్యక్తులకు పాఠశాలలను మరియు విద్యార్థులను రెండు గంటల పాటు అప్పగించడం వలన భద్రత మరియు రక్షణకు సంబంధించిన సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. తద్వారా ప్రభుత్వ పాఠశాలలపై తీవ్ర అప నమ్మకం పెరిగిపోయే ప్రమాదం ఉన్నది. జిల్లా బోర్డుల ఏర్పాటు అనేది ఓ నూతన ప్రతిపాదన. సరైన పర్యవేక్షణ నిమిత్తం ఇది ఆమోదయోగ్యమైనది కావచ్చు. సంఘాలు అనాదిగా డిమాండ్ చేస్తున్నదే. అయితే హైదరాబాద్ రం గారెడ్డి మేడ్చల్ లను మూడేసి జిల్లాలుగా, అటుపై మిగతా జిల్లాలను ఒక్కొ క్క జిల్లాను ఒక్కొక్క జిల్లా బోర్డులుగా మార్చాలన్నారు. జిల్లా బోర్డులో కలెక్టర్ చైర్మన్ గా, జిల్లా విద్యాధికారి, ఐటిడిఎ పీఓ, ఇద్దరు ప్రధానోపాధ్యాయులు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల నుండి 6 మంది ప్రతినిధులు ఇందులో గరిష్టంగా ఉండాలి. అందులో ఇద్దరు మహిళలు కనిష్టంగా, అదనంగా ఇద్దరు జనరల్ కేటగిరి నుండి తల్లిదండ్రులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఇద్దరు మండల విద్యాధికారులు, ఒక డైట్ ప్రిన్సిపాల్, ఒక స్వచ్ఛంద సంస్థ, గురు కులాల నుండి జిల్లా కోఆర్డినేటర్లు ఉండాలని, వీరంతా ఆలనా పాలన, బోధన ఇత్యాది పాఠశాల వ్యవహారాలను పర్యవేక్షణ చేయాలన్నారు. ఇప్పటికే పారదర్శకమైన సమాజ భాగస్వామ్యం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పేరిట ఉండగా, ప్రతి నెల పేరెంట్ టీచర్స్ సమావేశాలు నామ మాత్రంగానైనా నడుస్తుండగా ఇందులో రాజకీయాలను చొప్పించి ఎలాగైనా టీచర్లను పోక చెక్కలు




చేయాలని కమిషన్ భావిస్తున్నట్టుగా తోస్తున్నది. వీళ్లకు అనగా ఈ జిల్లా బోర్డుకు ఉపాధ్యాయులను నియమిం చుకోవడానికి, తొలగించుకోవడానికి అధికారం ఉండాలన్న వెర్రితనం ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ పట్ల వారికున్న చిత్తశుద్ధిగా దర్శనమిస్తున్నది. క్షేత్ర స్థాయి అవసరాల నేపథ్యంలో ఈ జిల్లా బోర్డు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు నిరంతరం సలహా సూచనలు ఇవ్వాలన్నారు. ఇవి స్థానిక పాఠశాలల సాధికారతను బలపరుస్తాయని ఒకవైపు, అసలు ఈ పాఠశాలనే అవసరం లేదని పబ్లిక్ స్కూళ్ళు శరణ్యమని పరస్పర విరుద్ధ అంశాలు నివేదికలో రంగరించారు. రెండేళ్ల ప్రొబేషన్ పీరియడ్‌తో ఐదేళ్ల కాలానికి కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ బోర్డ్ ఉపాధ్యాయ నియామకాలు జరపాలని, వారి ప్రతిభను జిల్లా బోర్డు మూ ల్యాంకన పరిచి మరో ఐదేండ్లకు విస్తరించవచ్చన్నారు. వారి ప్రతిభ తక్కువగా ఉన్నట్లయితే రెండు సంవత్సరాల బోనస్ పీరియడ్ అనంతరం తిరిగి పరీక్షించి కుదిరితే మరొక 5 ఏళ్లు పొడిగించాలని, లేనట్లయితే తొలగించాలని సూచించారు. నియామక ప్రక్రియలకు రిజ ర్వేషన్ ప్రక్రియలకు మండలం యూని ట్‌గా ఉండాలని, ఎలాంటి పరిస్థితుల్లో బదిలీ ఉండకూడదని, పనిచేయుచోటనే 15 కిలోమీటర్ల పరిధిలో స్థిరనివాసం ఉండాలన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఏర్పడే ఖాళీల భర్తీ ముందస్తుగా జరగాలన్నారు. కమిటీ ఏదైనా ప్రలోభాలకు లోనై ఉపాధ్యాయుని ని యామకాన్ని ఐదేళ్లకే నిలిపివేస్తే, ఉద్యో గ అర్హత వయసు దాటిన సదరు వ్యక్తి నడిబజారులో ఉండాలా? సంఘ వ్యతిరేక శక్తిగా మారాలా? ఇందులో పారదర్శకత పక్షపాత కోణాలను వారు స్పృశించలేదు. తరగతి బోధన ప్రతిభ ఆధారితంగా పదోన్నతులు ఉండాలని, విద్యార్థుల ప్రగతి, అసైన్మెంట్‌ల నిర్వహణ, వృత్తిలో నైపుణ్య అభివృద్ధి పదోన్నతులకు ప్రాతిపదికలని కొత్త రాజ్యాంగం రాశారు మురళి గారు. థర్డ్ పార్టీ నిర్వహించిన మూల్యాంకనంపై జిల్లా బోర్డు తుది నిర్ణయం జరగాలన్న మహా గొప్ప సూచన విద్యా వ్యవస్థలో శాశ్వతంగా నిలిచిపోతుంది. అయితే థర్డ్ పార్టీ ఏర్పాటుకు సంబంధించిన మార్గ దర్శకాలు కూడా రూపొందిస్తే బాగుండేది.

ఒక్కొక్క పేజీ తిరగేసిన కొద్దీ వికారం ఎక్కువ అవుతున్నది. నేల విడిచి సాము చేసి ఆచరణ సాధ్యం కానీ, ఆమోద యోగ్యం కానీ అసం బద్ధ ప్రతిపాదనలను కమిషన్ చేసింది. ఈపాటికి ప్రభుత్వం ఈ నివేదికను తెరచి ఉంటే వెంటనే చెత్తబుట్టలో పడవేసి సమాజానికి విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని పారదర్శకంగా చాటి చెప్పి ఉండేది.

ఉన్నత పాఠశాల హెచ్ఎం పోస్టుల భర్తీ 50% పదోన్నతులు 50% డైరెక్ట్ నియామకాలతో జరగాలని, ఇది రాబో యే పదేళ్లు మాత్రమే ఉండాలని, అనం తరం 100% డైరెక్ట్ నియామకాల ద్వారా జరగాలని సూచించారు. స్కూల్ అసిస్టెంట్ నియామకానికి ఐదేళ్ల కనీస బోధనా అర్హత, 45 సంవత్సరాల లోపు వయసు ఉండాలని. అంటే స్కూల్ అసిస్టెంటుకు నేరుగా అవకాశం ఉంటుం దాలేదా? చెప్పకుండానే, రాత పరీక్షతో పాటు మానసిక శాస్త్ర, వృత్తి నైపుణ్యాధారిత ప్రశ్నలతో పాటు సంబంధిత విష యపరిజ్ఞానంలో సమగ్ర పరీక్ష జరగా లని, దీనిని ఒక ఐఏఎస్ పరీక్ష కన్నా పకడ్బందీగా దృఢంగా బలంగా నిర్వ హించాలని చెప్పారు. ఇక ఎఫ్ఎసి ఎం ఈఓ విధానానికి తిలోదకాలు ఇచ్చి శాశ్వత ప్రాతిపదికన ఎంఈఓలను ఇవ్వా లని, పబ్లిక్ స్కూళ్ళు ప్రారంభమయ్యాక రెండు మండలాల ఎంఈఓలు సంయుక్తంగా ఒకరు పరిపాలన, ఒకరు విద్యావిషయక అంశాలను చూసుకో వాలని అన్నారు. కానీ వీరు ఐఏఎస్ లేదా ఐపీఎస్ పాసై ఉండాలా? లేదా? అన్నది మాత్రం సూచించలేదు. డిప్యూ టేషన్లకు ఫుల్ స్టాప్ పెట్టాలన్నారు. అటెండర్లు రికార్డు అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డీఈఓ విభాగంలోకి పదోన్నతుల కోసం రాకూడదని, వారికి అవకాశం ఉండ కూడదని ఉంటే అది అకాడమిక్ నాణ్యతను మరియు యాజమాన్య నాయకత్వం గౌరవాన్ని తగ్గిస్తుంది అన్నారు.

ఒక్కొక్క పేజీ తిరగేసిన కొద్దీ వికారం ఎక్కువ అవుతున్నది. నేల విడిచి సాము చేసి ఆచరణ సాధ్యం కానీ, ఆమోద యోగ్యం కానీ అసం బద్ధ ప్రతిపాదనలను కమిషన్ చేసింది. ఈపాటికి ప్రభుత్వం ఈ నివేదికను తెరచి ఉంటే వెంటనే చెత్తబుట్టలో పడవేసి సమాజానికి విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని పారదర్శకంగా చాటి చెప్పి ఉండేది. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు మరియు పుస్తకం తెరవాలని కోరుకుందాం.

..................

దాసరి శ్రీధర్
కరీంనగర్


# ఎలాంటి భయలు లేకుండా నిర్భయంగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

**ఒత్తిడి నీ అధిగామించి పరీక్షలకు సిద్ధం కావాలి**

**పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి ఐపీఎస్**

**వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రత డ్రగ్స్ మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు మరియు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీలో భాగంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ఓదెల మండలంలోని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ- విద్యార్థులకు అవగాహన సదస్సు,ప్యాడ్స్,జామెంట్రీ బాక్స్, పెన్స్ పంపిణి కార్యక్రమం ను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో ఓదెల మోడల్ స్కూల్లో నిర్వహించడం జరిగింది అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి ఐపీఎస్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. పరీక్ష సామాగ్రి పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్స్ ను డిసిపి వి బి రామ్ రెడ్డి ఐపీఎస్,పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ చేతుల మీదుగా అందజేశారు.ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ...పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన విడి ఆత్మవిశ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని డి సి పి విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు నిర్భయంగా ఎలాంటి భయాలకు,ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలు రాయాలని సూచించారు..ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. దాదాపుగా ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులే ఉంటారువారందరూ కూడా ప్రభుత్వ పాఠశాల లోనే విద్యను అభ్యసిస్తారు కాబట్టి వారికి సహకారంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదవ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టుగా భావించి చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని డీసీపీ సూచించారు.డిసిపి,ఏసిపి మరియు ఇతర పోలీసు అధికారులు అందరూ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి,పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్,సిబ్బంది,వై రమేష్ ఎంఈఓ,, మోటివేషన్ స్పీకర్ నరసింహా రెడ్డి ,పద్మ హెచ్ఎం జెడ్ పి హెచ్ ఎస్ ఓదెల, బి సాంబయ్య జిహెచ్ఎంపిహెచ్ఎస్ పోత్కపల్లి, ఎన్ ఏసుదాసు జిహెచ్ఎం జడ్.పి.హెచ్.ఎస్ కొలనూరు, వై రమేష్ జిహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ కనగర్తి, జి శ్రీనివాస్ ప్రిన్సిపల్ మోడల్ స్కూల్, కే జ్యోతి కేజీబీవీ స్కూల్ ఓదెల, మరియు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



# నోటీసు ఇవ్వకుండా కూల్చి వేయడం అమానుషం

**నష్టపరిహారం ఇవ్వాలి**

**మాజీ మార్కెట్ చైర్మన్ డిబి నాగభూషణం**

**వాస్తవం : అందోల్**

ఎఫ్ టి ఎల్ పరిధి ఉన్న బఫర్ జోన్ పరిధిలో ఉన్న ముందుగా నోటీసులు ఇచ్చి పని ఆపేయాలి కానీ కూల్చి వేస్తారని జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం విమర్శించారు. ఆయన మాట్లాడుతూ, ఇటీవల జోగిపేట తొమ్మిదో వార్డులోని 409 సర్వే నంబర్లో తన సొంత పట్టా భూమిలోపశువుల కోసం కడుతున్న కొట్టమును ఎఫ్ టి ఎల్ పరిధిలోకి వస్తుందని అధికారులుకూల్చి వేశారు. మరి పక్కనే ఉన్న కొద్ది మీటర్ల దూరంలో ఉన్న బంగాళాను ఎందుకు కూల్చలేదని దాని మాట కూడా ఎందుకు ఎత్తలేదు అని ఆయన విమర్శించారు. అది రెడ్డి వర్గానికి చెందినది కావడం



ఈ పశువుల కొట్టం బీసీ ముదిరాజువర్గానికి చెందినది కావడం చేతనే కూలగొట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు రైతు పని బిస్మెట్ లెవెల్ లోనే ఎప్పుడో బంద్ చేశాడని అది కూడా చూడకుండా నోటీసు ఇవ్వకుండా కులగొట్టడం అమానుషమని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు దానికి స్పందించి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అంత్యక్రియలకు

## ఆర్థిక సాయం అందజేసిన కౌన్సిలర్



**వాస్తవం : ఆందోల్**

అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన 16 వ వార్డు నివాసికి అవార్డు కౌన్సిలర్ ఆర్థిక సాయం అందజేశారు.జోగిపేట పట్టణంలోని 16వ వార్డులో ఉండే కడపే భానుప్రియ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూకన్ను మూసింది. విషయం తెలుసుకున్న 16 వ వాడు కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు 5000 రూపాయలు అందజేశారు. అలాగే కుటుంబానికి అన్ని విధాలు ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# జిల్లాలో ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలు చెల్లించాలి

**పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి**

**ఉపాధి నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలు ఆపాలి సీపీఎం**

**జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు జిల్లా ఏపీడికి సిపి ఎం**

**ప్రతినిధి బృందం వినతి**

**వాస్తవం : సంగారెడ్డి**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఐఎం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాల ని డిఆర్డిఏ ఏపీడికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయ రాజు గారు మాట్లాడుతూ రికార్డు చేయగానే డొక్కాడ నటువంటి కూలీలకు పనిచేసిన 8 వారాలు కూలీ డబ్బులు ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఉపాధి హామీ చట్టం 15 రోజుల్లో కచ్చితంగా కూలీ డబ్బులు ఇవ్వాలని చెబుతున్న పాలకులు మూడు నెలలైనా ఎం దుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. గ్రామాలలో రైతాం గానికి ఉపయోగపడేటువంటి పద్ధతుల్లో కూలీలు పని చేస్తున్నారని గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్న కూ లీలకు ప్రతివారం వేతనం చెల్లించాలని డిమాండ్ చేశా రు.15 రోజుల్లో వేతనాలు చెల్లించకుంటే సంబంధిత అధికారుల జీతాల నుంచి కోతవిధించి కూలీలకు ఇవ్వా ల్సి ఉంటుందని కూడా చట్టం చెబుతుందని అధికారుల చొరవ ఎక్కువగా ఉండాలని అన్నారు. మండుటెండలో పనిచేస్తున్నటువం టి కూలీలకు టెంట్ సౌకర్యం మంచి నీళ్లు వెంటనే ఇవ్వాలని పని ప్రదేశంలో దెబ్బలు తగిలితే ఐదెం కాటన్ లాంటిది మెడికల్ కిట్టు ద్వారా అందిం చాల్సింది పోయి ఎక్కడ ఇవ్వడం లేదని వీటన్నింటిని వెంటనే పని ప్రదే శంలో సమకూర్చాలని అన్నారు. ఉపా ధి హామీ కూలీలకు



నోటికాడి ముద్దను లాక్కునే విధం గా కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చి అనేక ఇబ్బందులు పెడుతుందని అన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం రద్దు చేసి ఐరిస్ ఫోటోలను తీసివే యాలని డిమాండ్ చేశారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# డ్రగ్స్ రహిత రాష్ట్రంగా రూపొందించాలి

### పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక భద్రత

### డ్రగ్స్‌కు అడ్డుకట్టపై అవగాహన

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డ్రగ్స్ నిర్మూలన టీం డైరెక్టర్ శాందీప్ శ్యాండిల్య పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పిల్లల భద్రత -- డ్రగ్స్‌కు అడ్డుకట్ట కార్యక్రమంలో బాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ నటేష్ సిరిసిల్ల పట్టణ పరిధిలోని గీతానగర్ ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించి, డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలు,వాటి దుష్పరిణామాలు,అలాగే పిల్లల భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన నేటితరం విద్యార్థులని, వారిని మాదకద్రవ్యాల మహమ్మారి నుండి కాపాడుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. విద్యార్థి దశ నుంచే డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,విద్యార్థులు తమ శక్తిని, క్రీడలు, విద్య, ఇతర నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించుకోవాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా,లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్ వ్యాపారంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని,యువత భవిష్యత్తును కాపాడటమే పోలీస్ శాఖ,టీమ్‌ల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంఆకస్మిక తనిఖీ

వాస్తవం : తంగళ్ళపల్లి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల పీహెచ్ సీని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా వైద్యులు,సిబ్బంది హాజరు రిజిస్టర్,రక్త పరీక్షలు చేసే ల్యాబ్,మందుల గది,ఇతర గదులు,ఆవరణ పరిశీలించారు.వ్యాక్సిన్లు,మందుల నిలువపై ఆరా తీశారు.రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలుపాలని సూచించారు.ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు జీవన విధానం,నైతిక విలువలు

# కెరీర్ గైడెన్స్ పై అవగాహన

వాస్తవం : కామారెడ్డి






బీర్కూర్ పి ఎం సి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో9,10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ సైకాలజిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు కే.రామచంద్రుడు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికా రి వెంకన్న ఆధ్వర్యంలో బీర్కూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రాబోయే రోజుల్లో ఎలాంటి వి ద్యను అభ్యసించాలి,పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, ఉన్నత లక్ష్యం వైపు ఎలా ముందుకు సాగాలి తదితర అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో అర్థ మయ్యే విధంగా వివరించారు. పి ఎం సి గతంలో వేలా దిమంది విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్ మార్గదర్శక సె షన్లను నిర్వహించి శాస్త్రీయ మానసిక అంచనా పద్ధతు లు ఉపయోగించి కెరీర్ మార్గాన్ని ఎంచుకోవడం ఎలా అనే వాటిపై విద్యార్థులకు కార్పొరేట్ ట్రైనర్ సాఫ్ట్ స్కి ల్స్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, తదితర అన్ని అంశాలపై కులం కుశంగా వివరించారు. పబ్లిక్ స్పీకింగ్ , వ్యక్తి తో బ్రాండింగ్ కమ్యూనికేషన్,స్కిల్స్ ఎమోషనల్ ఇంటెలిజె న్స్,నాయకత్వం,టీం వర్క్,ఒత్తిడి,సమయ నిర్వహణ,అల వాట్లు ఏర్పడం,విద్యార్థులకు అవగాహన,ప్లానింగ్ తది తర వాటిపై వివరంగా తెలిపారు. జీవన విధానం కలల సాకారం చేసుకోవడం అనుసరించే విధానం తదితర వాటిపై కే రామచంద్రుడు సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి శివరాం ఎటిఎం ఇన్చార్జ్ రామాంజనేయులు,విద్యార్థిని,విద్యార్థులు, ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి విద్యార్థులకు

# ప్యాడ్లు,పెన్నుల పంపిణీ

### పదవ వార్డ్ మెంబర్ చెరుకుపల్లి శివరాణి రాజు



వాస్తవం : మాడుగులపల్లి

మాడుగులపల్లి మండలంలోని చెరువుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ పదవ వార్డు మెంబర్ చెరుకుపల్లి శివరాణి రాజు ఆధ్వర్యంలో పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి జీవితాన్ని మలుపు తిప్పే పరీక్ష అని శ్రద్ధగా చదువుకొని మంచిగా పరీక్షలు రాయాలని వత్తిడి లేకుండా చదువుకుని ఆహ్లాదకర వాతావరణంలో ఒత్తిడి లేకుండా జీవితంలో ఎదగాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్,ఉపాధ్యాయులు వేణుగోపాలస్వామి,సోమయ్య,వెంకటయ్య, వెంకటేశ్వర్లు,రాజయ్య,భిక్షం మమత,సలీం పాష,జానీ పాష,పాల్గొన్నారు.

# నూతన భవనాలకు భూమి పూజ




వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెళ్ళ గ్రామంలో 12 లక్షల రూపాయలతో నూతన అంగన్వాడి భవనం, 10 లక్షలతో రూపాయలతో లక్ష్మీ మహిళా సమాఖ్య సంఘ నూతన భవనం కస్బే కట్కూర్ గ్రామం లో రెండు మహిళా సమాఖ్య భవనాలు సమన్వయ,భగవతి మహిళా వి వో భవనాలకు 10 లక్షల చొప్పున మంజూరు కాగా నేడు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారయణ గౌడ్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరాల నర్సింగం గౌడ్,జిల్లెళ్ళ సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్,కట్కూర్ సర్పంచ్ బొడ్డు స్వాతి,డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు పబ్బతి కృష్ణారెడ్డి,మునిగల రాజు, రాజేశ్వర్ రావు,నరేందర్,శ్రీనివాస్,పై గ్రామాల ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ కూలీలకు

# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన సర్పంచ్

వాస్తవం : ఎల్లారెడ్డిపేట:



ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు.పని ప్రదేశాన్ని సందర్శించిన సందర్భంగా కూలీల సమస్యలను తెలుసుకున్న ఆయన,ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సుమారు 85 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు సర్పంచ్ రమేష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.మీకు కావాలంటే దీనికి పేపర్ స్టైల్ హెడ్డింగ్, చిన్న కోట్, లేదా సోషల్ మీడియా పో స్టు స్టైల్లో కూడా తయారు చేసి ఇస్తాను.

# డ్రగ్స్‌పై దండయాత్ర

**మార్గదర్శి స్కూల్ విద్యార్థుల అవగాహన ర్యాలీ**





వాస్తవం : కోనరావుపేట

డ్రగ్స్ నిర్మూలనకు మార్గదర్శి స్కూల్ విద్యార్థులు దండ యాత్ర ప్రారంభించారు. కోనరావుపేట మండల కేంద్రంలో గురువారం అవగాహన కల్పించారు. ప్లై కార్డ్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శి పాఠశాల వ్యవస్థాపకులు మండల చిరంజీవి మాట్లాడుతూ.. విద్యార్థి యువత సన్మార్గంలో నడవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరైన వాడినా, లేదా అమ్మిన వారి పైన చట్టపరమైన కేసులు నమోదు అవుతాయని, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ద్వారా నియంత్రణ కఠినమైన జైలు శిక్షలు ఉంటాయని, కాబట్టి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఎవరైనా మత్తు పదార్థాలు వాడిన, లేదా అమ్మిన పోలీసులకు తెలియచేయాలని, యువత డ్రక్స్‌కు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు



జైపూర్ : వాస్తవం

జైపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాలలో గతంలో విద్యను అభ్యసించి ఉపాధ్యాయుడిగా సేవలందించి పదవీ విరమణ చేసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు దత్త కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా మాట్లాడిన దత్త కుమార్ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. గురువుల సూచనలు పాటిస్తూ లక్ష్యంతో ముందుకు సాగితే విజయాలు సాధించడం సులభమని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో పట్టుదలతో కృషి చేసి భవిష్యత్తులో మంచి స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను చూసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. చివరగా పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ అధ్యక్షురాలు మద్దుల సునీత, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు గోపాల్, శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2025-26 బ్యాచ్ విద్యార్థులకు గురువారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ పంచాయతీ సర్పంచ్ శోభారాణి సుధాకర్ హాజరై మాట్లాడుతూ..... విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు తెచ్చుకొని గ్రామ, మండల, జిల్లా స్థాయి లలో మంచి మార్కులు తెచ్చుకుని తల్లిదండ్రులకు, మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాలప్రధానోపాధ్యాయురాలు శీలం సునీతా రాణి మాట్లాడుతూ... విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్య దిశలోనే క్రమశిక్షణతో చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. అంతే కాకుండా విద్యార్థులు పరీక్షకు ముందు పరీక్ష సమయంలో ఎలాంటి ఆందోళన పడవద్దని నిర్భయంగా పరీక్షలు రాయాలని తెలియజేశారు. తర్వాత ఉపాధ్యాయులు వారి వారి సబ్జెక్టుల వారిగా సలహాలు సూచనలు చేశారు. తదనంతరం పదవ తరగతి విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా హాల్ టికెట్స్ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగ తిరుపతి, పాఠశాల విద్యా సలహాదారు గడ్డం దేవయ్య, ఉపాధ్యాయులు శ్రీరాముల నరేందర్, ప్యారం లక్ష్మీనారాయణ, కృష్ణ చైతన్య, సుస్మిత, వీరగోని చైతన్ గౌడ్, కవిత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190




## టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడును కలిసిన మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ మఠం



వాస్తవం : అందోల్

సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల పరిధిలోని కిచ్చన్న పల్లి ప్రాచీన వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి 1.9 కోట్లు, అలాగే జోగిపేటలోని టీటీడీ కళ్యాణమండపం భయంతో నిర్మాణానికి 69 లక్షలు మంజూరు చేసిన టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ను మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ మట ము బిక్షపతి, అనువంశిక ధర్మకర్తలు కామాచార్యులు హానిక నాయకులు గంగా జగినాథ్, రామా గౌడ్, రాజశేఖర్ కులకర్ణి జగదీశ్వర్ నాగరాజు శ్రీశైలంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు

## నాగిళ్ళలో ఉరేసుకొని వృద్ధుడి ఆత్మహత్య



వాస్తవం : మాడుగుల

మండల పరిధిలోని మాడుగుల మండలం నాగిళ్ల గ్రామానికి చెందిన జక్కుల గోపాల్ తండి ముత్యాలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం అతని తండ్రి అయిన జక్కుల ముత్యాలు.వయసు:80 సంవత్సరాలు అతనికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారు.తన తండ్రి యొక్క ఆరోగ్యం బాగాలేదు అతనికి ఆస్తమారోగం ఉన్నది అతని కొన్ని రోజులుగా ఎర్రగడ్డలో హాస్పిటల్లో చికిత్స పొందుతూ అతని పెద్ద కొడుకు ఇంట్లో ఉంటున్నాడు అయితే నిన్న అనగా తేదీ 11.03.2026 రోజు మధ్యాహ్నం మూడు గంటలకు అతని అన్న కొడుకు అయినా రాకేష్ ఫిర్యాది యొక్క నాన్నకు ఫోన్ చేయగా కందుకూరులో హాస్పిటల్‌లో చూయించుకుంటున్నాను అని చెప్పారు అయితే అదే రోజు రాత్రి 8 గంటలకు అతని పక్కింటివాడైన బొల్లు యాదయ్య అతనికి ఫోన్ చేసి మీ నాన్న ఇంట్లో రేకులకు ఉన్న రాడ్‌కు తాడుతో ఉరి వేసుకొని చనిపోయాడు అని చెప్పినాడు అని ఫిర్యాదు ఇవ్వగా ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము మాడుగుల పోలీసులు తెలిపారు.

## సోషల్ మీడియాలో

# పోలీసుల నిఘా



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల ఎస్సై కే.రాహుల్ రెడ్డి మాట్లా డుతూ సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్,వాట్సాప్, ట్విట్టర్,ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో వ్యక్తిగతంగా లేదా మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా,రాజకీయాలకు సంబంధించిన తప్పుడు సమాచారం (ఫేక్ మెసేజ్‌లు), వీడియోలు ఎవరూ పోస్ట్ చేయకూడదని, ఫార్వర్డ్ చేయకూడదని సూచించారు.ఎవరినైనాదూషించేలా లేదా సమాజంలో ఉద్రిక్తతలు రేపే విధంగా పోస్టులు పెట్టినా,ఫార్వర్డ్ చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోస్టులు చేసిన వారితో పాటు వాటిని అనుమతించిన గ్రూప్ అడ్మిన్ లపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసు కుంటామని తెలిపారు.ప్రతి ఒక్కరు ఎలాంటి ఉద్వేగాల కు లోనుకాకుండా సంయమనం పాటిస్తూ శాంతి భద్రత ల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై రాహుల్ రెడ్డి ప్రజలను కోరారు.

# చీటింగ్ కేసులో ఇద్దరికి శిక్ష విధింపు

వాస్తవం : వేములవాడ

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మోసం చేసిన కేసులో ఇద్దరు నిందితులకు కోర్టు శిక్ష విధించినట్లు వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్తెలిపారు.వివరాలు వేములవాడ మండలం హన్మాజిపేట గ్రా మానికి చెందిన కనపర్తి నారాయణ 2006 వ సంవ త్సరంలో వెగ్గలం రవికాంత్ దేవరపల్లి సంజీవ రెడ్డి అనే వ్యక్తులు"ఉషా ఎయిర్లైన్స్ ప్రైవేట్ లిమిటెడ్"అనే సంస్థను స్థాపించామని చెప్పిడైరెక్టర్ కోటా కింద షేర్లు తీ సుకుంటే మూడు సంవత్సరాల్లో పెట్టుబడిని మూడు రెట్లు చేస్తామని నమ్మించిమోసంచేశారు.వారి మాటలు నమ్మి ఫిర్యాదుదారు సహా 24 మంది రైతులు అప్పులు చేసి మొత్తం రూ.27,00,000 పెట్టుబడి పెట్టారు.గడు వు పూర్తైన తర్వాత డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగినప్పటికీ నిందితులు వివిధ కారణాలు చెప్పి డబ్బులు ఇవ్వ కుండా మోసం చేసినట్లు ఫిర్యాదు అందడంతో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసు దర్యాప్తు అనంతరం చార్జ్ షీట్ను కోర్టులో దాఖలు చేయగా వేములవాడ న్యా యమూర్తి కె జ్యోతిర్మయి విచారణ అనంతరం నిందితు లు వెగ్గలం రవికాంత్, దేవరపల్లి సంజీవ రెడ్డిలకు 3 సంవత్స



రాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.50,000 చొప్పున జరిమానా,ఫిర్యాదు దారుడికి ఇద్దరు నిందితులనుండి చెరొక రూ.1,00, 000 మొత్తం గా రూ.2,00,000 పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు.

## పదవ తరగతి పరీక్షల

# శాంతి భద్రతలకు పకడ్బందీ ఏర్పాట్లు

### వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్

వాస్తవం: వేములవాడ

పదవ తరగతి ఫైనల్ పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వేములవాడ టౌన్ సిఐ వీర ప్రసాద్ తెలిపారు.వేములవాడ పట్టణ పరిధిలో నిర్వహించే పదవ తరగతి ఫైనల్ పరీక్షలకు శాంతి భద్రతలను తహసీల్దార్ వేములవాడ ఆదేశాల మేరకు ప్రత్యేక నిషేధాజ్ఞలు అమల్లోకి తెచ్చినట్లు ప్రజలకు తెలియజేశారు.ఈనెల 14 నుండి మే 15 వరకు పరీక్షలు నిర్వహించబడనున్నాయి.పరీక్షల నిర్వహణ కోసం ప్రతి పరీక్షా కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని,పరీక్ష సమయం: ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఉంటుందని,పరీక్షా కేంద్రాల సమీపంలో ఐదు గురికి పైగా గుమికూడడం నిషేధమని,తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ ప్రతినిధులు, ఇతర అనుమతి లేని వ్యక్తులు అక్కడ నిల్చోవడం లేదా తిరగడం నిషేధమని, లౌడ్ స్పీకర్లు, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్స్ లేదా శబ్దం కలిగించే పరికరాల వినియోగం నిషేధమని,పరీక్షాకేంద్రాల




సమీపంలోని జిరాక్స్ ,ఫోటోకాపీ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు పరీక్ష సమయాల్లో మూసివేయాలని, మొబైల్ ద్వారా లేదా ఇతర మార్గాల్లో పరీక్షలో అక్రమాలకు సహకరించే చర్యలు కఠినంగా నిషేధమని,ఈ ఆదేశాలను పోలీస్ శాఖ కఠినంగా అమలు చేస్తుందని,ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. పదవ తరగతి ఫైనల్ పరీక్షల ఆంక్షలు అమలు చేయాలని కోరారు.

# ఐద్వా ఆవిష్కరణ దినోత్సవం



వాస్తవం: సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణంలోని అమృత్ లాల్ శుక్ల భవన్లో ఐద్వా ఆవిష్కరణ దినోత్సవం పురస్కరించుకొని ఐద్వా జిల్లా కార్యదర్శి జవాజి విమల గురువారం జెండాను ఎగురవేశారు.మహిళల హక్కులకు ఉద్యమించాలని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మహిళలు అధ్యక్షురాలు సూరం పద్మ,ఆడెపు రజిత,కోడమరుణ, కోడం లలిత,రాజేశ్వరి,రాజ్యలక్ష్మి,వనిత,సరిత,పాల్గొన్నారు.

### ప్రమాదంలో గాయపడిన బీజేపీ కార్యకర్తను

# పరామర్శించిన జిల్లా నాయకులు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెం ది న బీజేపీ కార్యకర్త పసుల బాలకృష్ణ రోడ్డు ప్రమా దం లో గాయపడగా, ఆయనను ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయినగోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి పరామర్శిం చారు.ఈ సందర్భంగా బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రమాదంలో గాయపడిన బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో బీజేపీ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రం రెడ్డి, మండల ప్రధాన కార్య దర్శులు దాసరి గణేష్, నంది నరేష్,కృష్ణ హరి,తిరుపతి రవి, స్థానిక బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని బాలకృష్ణను పరామర్శించారు.

# హుస్నాబాద్లో వానరాల హల్ చల్

**వ్యక్తిపై దాడి,వానరాల నుండి కాపాడాలని పట్టణ ప్రజల మొర**

వాస్తవం : హుస్నాబాద్

వానరాలు పట్టణంలో గుంపులుగా తిరుగుతూ హల్ చల్ చేస్తున్నాయి. పాదచారులను, వాహనాలపై వెళ్లే వ్యక్తులను గాయపరుస్తుండడంతో పట్టణ ప్రజలు భయ భ్రాంతులకు గురి కావలసిన పరిస్థితి నెలకొంటున్నది. వానరాల బెడద నుండి విముక్తి కల్పించండి మహాప్రభో అని పట్టణవాసులు, పలు కాలనీలవాసులు చెబుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. వెరసి పట్టణ ప్రజలే వానరాల దాడికి గురి కావలసి వస్తుంది. ఈ విషయంలో అధికారులు చర్యలు చేపట్టడంలో శూన్యం అని చెప్పక తప్పదు.గురువారం రెడ్డి కాలనీలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దూడం చిరంజీవి స్వగ్రామం కోహెడ మండలం పెద్ద సముద్రాల గ్రామం. సాయంత్రం ఇంటికి వెళ్తుండగా, ఫోన్ వచ్చింది. దీంతో ద్విచక్ర వాహనాన్ని ఆపి ఫోన్ మాట్లాడుతున్నాడు. ఇంతలో గుంపులుగా వచ్చిన వానరాలు చిరంజీవిపై దాడి చేసి ఎడమ చేయి మరియు వీపుపై గాయపరిచాయి. వెంటనే పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాడు.ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో అధికారులు మెతక వైఖరి అవలంబిస్తున్నట్లు కనబడుతున్నది.నాయకులు, అధికారులపై దాడి చేస్తే చర్యలు ఉంటాయా?సామాన్య ప్రజలపై వానరాలు దాడి చేస్తే పట్టించుకోలేని అధికారులు,నాయకులు వారిపై వానరాలు దాడి చేస్తే మాత్రం తక్షణమే స్పందిస్తారు. సామాన్య ప్రజలకు ఒక విధంగా అధికారులు, నాయకులకు ఒక విధంగా చర్యలు అనేవి ఉండకూడదు అనేది పట్టణ ప్రజల కోరిక. వానరాల సమస్య ఉందని గతంలో పలుమార్లు అధికారులకు, నాయకులకు మొరపెట్టుకున్నప్పటికీ పెడచెవిన పెట్టారు.



పట్టణంలో వానరాల తీవ్రత అధికంగా ఉందని అధికారులకు తెలుసు. అయినా నిర్లక్ష్యం వహిస్తున్నారు. కానీ వీటి దాడిలో బలి అయ్యేది మాత్రం సామాన్య ప్రజలే. ఇప్పటికైనా వానరాల బెడద నుండి తమను రక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు

# అరగంట ముందు చేరుకోవాలి

### ఎంఈఓ శంకర్ రాథోడ్

వాస్తవం : రాజేంద్రనగర్

టెన్త్ పబ్లిక్ పరీక్షలను రాసే విద్యార్థులు ఎలాంటి ఆందో ళనకు గురి కావద్దని పరీక్షా కేంద్రాలకు కనీసం అరగంట ముందు చేరుకోవాలని రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ మండల ఎంఈఓ శంకర్ రాథోడ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మండల కార్యాలయంలో పరీక్షలకు సంబంధించిన వివరాలను తెలుపుతూ. రంగా రెడ్డి జిల్లా రాజేంద్రనగర్మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలకు చెందిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు 14 మార్చి 2026 నుండి 16 ఏప్రిల్ 2026 వరకు జరగనున్నాయన్నారు. రాజేంద్రనగర్ మండలంలో మొత్తం 5080 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులు 924, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 415 6 మంది విద్యార్థులు పరీక్షలురాయనున్నట్లు వెల్లడించారు. మండలంలో మొత్తం 22 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక సిఎస్ (చీఫ్ సూపరింటెండెంట్),ఒక డిఓ (డిపార్టుమెంటల్ ఆఫీసర్)నియమించడం జరిగిందన్నారు. అద నంగా మొత్తం 264 మంది ఇన్విజిలేటర్లు విధి నిర్వహణలో ఉంటున్నట్లు తెలిపారు. పరీక్షలు జరిగే సమయం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు హాల్ టికెట్



తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష హాల్లో నిషే ధమని తెలిపారు. తల్లిదండ్రులు,పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులుసమయానికి పరీక్షా కేంద్రాలకు హా జరవ్వడానికి సహకరించాలని కోరారు.

## వినియోగదారులు ఆన్ లైన్‌లో

# మాత్రమే సిలిండర్ బుక్ చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు

జైపూర్ : వాస్తవం

గ్యాస్ వినియోగదారులు ఆన్ లైన్‌లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఎల్ పి జి డీలర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి గ్యాస్ కంపెనీల సేల్స్ అధికారులతో ఫోన్ ద్వారా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో గృహ అవసరాల కోసం వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీలు, గోదాముల వద్దకు వెళ్లకుండా ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని తెలిపారు. గ్యాస్ బుకింగ్ సమయం సింగిల్ సిలిండర్ వారికి 25 రోజులు, డబుల్ సిలిండర్ వారికి 30 రోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో వినియోగదారులు డెలివరీ బాయ్ కు ఓ టి పి చెప్పి సహకరించాలని, హోటల్,



రెస్టారెంట్లలో వాణిజ్య సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు ఉపయోగించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల విషయంలో ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి,బ్లాక్ మార్కెట్‌లో సిలిండర్లను విక్రయించాలని చూస్తే నిత్యవసరల సరుకుల చట్టం 1955 క్రింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్ పి జి వినియోగదారులు కె వై సి తప్పనిసరిగా చేసుకోవాలని,గ్యాస్ ఏజెన్సీల వద్ద, ఆన్ లైన్, గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్,యాప్‌లో, గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద పూర్తి చేసుకోవచ్చని తెలిపారు.

## నమ్మించి మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

వాస్తవం : వేములవాడ

మహిళను నమ్మించి మోసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ డిఎస్పీ ఎ శ్రీనివాసులు ప్రకటించారు. వివరాలు..వేములవాడ పట్టణం లోని ఒక ప్రైవేటు హాస్పిటల్ లో పని చేస్తు ఇదివరకే పెళ్లి చేసుకొని ఇద్దరు పిల్లలు ఉన్న గుగ్గిళ్ల అలియాస్ ఉగిల పావన్ కళ్యాణ్(28) అనే ఆరే కులం బోయినపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన కళ్యాణ్ ప్రస్తుతం నివాసం సాయి నగర్ ఉంటున్నాడు. వేములవాడ పట్టణం కళ్యాణ్ తన సహచర ఉద్యోగి తో చనువుగా ఉంటూ ప్రేమ పెళ్లి అనే మాయమాటలు చెప్పి ఆమెను శారీరకంగా అనుభవించి ఆమె గర్భం దాల్చడానికి కారణమైన కళ్యాణ్ పై వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు కాగా గురువారం కళ్యాణ్ ను అరెస్ట్ చేసి జుడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## గ్రామ సమాచార దర్శని పుస్తకాన్ని

## కలెక్టర్‌కు అందజేసిన సర్పంచ్ రేణుక



వాస్తవం : ధర్మసాగర్

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామానికి సంబంధించిన సమగ్ర సమాచారంతో రూపొందించిన ముప్పారం సమాచార దర్శని పుస్తకాన్ని గురువారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కి గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక అందజేశారు. సర్పంచుల అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సదస్సుకు హాజరైన సర్పంచ్ రేణుకను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పిలిపించి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,విలేజ్ క్యాబినెట్ పని తీరు తదితర అంశాలపై కలెక్టర్ వాకబు చేశారు. సర్పంచిగా బాధ్యతలు స్వీకరించి మూడు నెలల వ్యవధిలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ పథకాల కింద మంజూరైన నిధులు,గ్రామ విజనరీ ప్రణాళిక గురించి సర్పంచ్ రేణుక వివరించారు. అలాగే ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందిస్తున్న ప్రోత్సాహాన్ని కూడా జిల్లా అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రవి,డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులకు కూడా ముప్పారం గ్రామ డైరీని సర్పంచ్ రేణుక అందజేశారు.

# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ఈ నెల 14 వ తేదీ నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పదో తరగతి పరీక్షలు ఈ నెల14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు నిర్వహించనున్నారని తెలిపారు. 7,317 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. పరీక్షాకేంద్రాల వద్ద పరీక్ష జవాబు పత్రాలను ప్రశ్నపత్రాలను తరలించే సమయంలో పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్ష జరుగుతున్నంత సేపు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయం అనుకూలంగా తగినంత బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షలు కొనసాగే సమయంలో సమీప జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వసతులను ఏర్పాటు చేయాలని, ఏఎన్ఎం ను అందుబాటులో ఉంచి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాం



టి ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రదేశాల్లో వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య,డీటీఓ నవీన్ కుమార్,జిల్లా వైద్యాధికారి రజిత,ఆర్టీసీ,పోస్టల్, వైద్య శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.